# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి: సంపుటి : 01, సంచిక : 159, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) గురువారం - 15 - ఆగష్టు - 2024


## ప్రధాని మోదీ ఖాతాలో అరుదైన ఘనత..



- 11వ సారి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, జాతిని ఉద్దేశించి ప్రసంగించనున్న మోదీ
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు దాదాపు నాలుగువేల మంది ప్రత్యేక అతిథులు

## అసోం మెడికల్ కాలేజీ వివాదాస్పద అడ్వైజరీ రద్దు




గువాహటి: పశ్చిమ బెంగాల్‌లో జూనియర్ డాక్టర్ హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో అసోంలోని సిల్చార్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ జారీ చేసిన అడ్వైజరీ(సూచనలు)పై తీవ్రంగా విమర్శలు వ్యక్తం అయ్యారు. దీంతో సదరు ఆస్పత్రి జారీ చేసిన సూచనల అడ్వైజరీని రద్దు చేసినట్లు ప్రకటించింది.

## భారత్ అమ్ములపొదిలో శత్రుభీకర 'కమికాజే' డ్రోన్లు

స్వదేశీ పరిజ్ఞానం, సాంకేతికతో ఆత్మాహుతి డ్రోన్ లు 'కమికాజే'ను ఆవిష్కరించిన హెచ్ఏఎల్ ఉక్రెయిన్ – రష్యా వార్ లో విజయవంతంగా లక్ష్యాలను ఛేదించిన ఈ తరహా డ్రోన్ లు గంటకు 180 కిలోమీటర్ల వేగంతో వెయ్యి కిలోమీటర్ల పరిధి వరకూ లక్ష్యాలను ఛేదించగల సత్తా



## స్వాతంత్ర్య వేడుకల్లో ఆత్మాహుతి దాడికి కుట్ర.. ఢిల్లీలో హై అలర్ట్

- జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడవచ్చని నిఘా వర్గాలకు సమాచారం
- ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తం
- కేవలం ఆగస్టు 15 నాడే ఈ దాడి జరుగుతుందని చెప్పలేం రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు



వివరాలు 2లో..

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో భద్రతా ధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలకు ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు హెచ్చరించడంతో ఢిల్లీ పోలీసులు అప్రమత్తమయ్యారు.

## మెరిసిపోతున్న కొండారెడ్డి బురుజు.. పంద్రాగస్టు వేళ ప్రత్యేక అలంకరణ





- స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు
- కర్నూలులో కొండారెడ్డి బురుజుకు విద్యుత్ దీపాలతో అలంకరణ
- మువ్వన్నెల రంగులతో మెరిసిపోతున్న బురుజు

అమరావతి: స్వాతంత్ర్య వేడుకలకు దేశం సిద్ధమైంది. గల్లీ నుంచి ఢిల్లీ వరకూ తిరంగా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కర్నూలు జిల్లాలో కొండారెడ్డి బురుజుకు ప్రత్యేక స్థానం ఉంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పురావస్తు శాఖ అధికారులు

# రుషికొండ ప్యాలెస్ మీద బాబు కీలక నిర్ణయం!

- రుషికొండ ప్యాలెస్ ని ఏమి చేయాలన్నది టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఇప్పటికీ అర్థం కావడం లేదు
- ఒకటి రెండు కాన్ఫరెన్స్ హాల్స్ ఉన్నాయి కానీ మిగిలినవి విడిది కోసం ఏర్పాటు చేసినట్లుగానే డిజైన్
- ఇదిలా ఉండగా ఏపీ టూరిజం మీద చంద్రబాబు సమీక్ష నిర్వహించారు
- ఈ సందర్భంగా మరోసారి రుషికొండ ప్యాలెస్ ప్రస్తావన వచ్చింది



తాము అప్పట్లో పెట్టుబడుల కోసం 190 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే దాని ద్వారా 1,939 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తద్వారా 10,573మందికి ఉద్యోగాలు వచ్చాయని చంద్రబాబు గుర్తు చేశారు. అదే గత ప్రభుత్వం 117 ఒప్పందాలు చేసుకుంటే కేవలం 3 ప్రాజెక్టులు మాత్రమే కార్యరూపం దాల్చాయన్నారు.

అమరావతి: విశాఖలో భీమిలీ వైపు ఉన్న బీచ్ రోడ్డులో గత వైసీపీ ప్రభుత్వం అయిదు వందల కోట్లతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్ ని ఏమి చేయాలన్నది టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఇప్పటికీ అర్థం కావడం లేదు. దానికి రిసార్ట్ గా వాడు కుందామా అంటే అది నివాస భవనం మాదిరిగా నిర్మించారు. పోనీ సదస్సులు సమావేశాలకు విని యోగిద్దామా మిగతా..2లో

## ఆందోళనల మాటున విధ్వంసం.. అల్లరి మూకలపై మండిపడ్డ షేక్ హసీనా



- దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్
- దేశం విడిచి పెట్టిన తర్వాత తొలిసారిగా స్పందించిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని
- ఇలాంటి విధ్వంసకారుల వల్లే తన కుటుంబాన్ని కోల్పోయానని ఆవేదన

ఢిల్లీ: బంగ్లాదేశ్ లో జరుగుతున్న ఆందోళనలపై ఆ దేశ మాజీ ప్రధాని, అవామీ లీగ్ చీఫ్ షేక్ హసీనా తీవ్ర ఆరోపణలు చేశారు. నిరసనల పేరుతో కొంతమంది విధ్వంసం సృష్టిస్తున్నారని, అలాంటి వారిని మిగతా..2లో

## ప్రజా పాలన అంటే.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..?



మున్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మత్తులకు కూడా పైసలు లేకపోవడం దుర్మార్గం కాదా..? వర్షాకాలంలో అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారు..?

- కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయి
- నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి
- పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మాజీ సర్పంచ్‌లపై నిర్బంధాలు
- దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యం

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్ట ణాలు కంపు కొడుతు న్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలం గాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. మిగతా..2లో

## ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయి: సీఎం చంద్రబాబు




- నేడు (ఆగస్టు 15) స్వాతంత్ర్య దినోత్సవం
- ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీఎం చంద్రబాబు
- ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపు

అమరావతి : నేడు (ఆగస్టు 15) భారతదేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనుండగా, ఏపీ సీఎం చంద్రబాబు మిగతా..2లో


## తెలంగాణ హెడ్ కానిస్టేబుల్‌కు అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పతకం



- దేశవ్యాప్తంగా 1,037 మందికి మెడల్స్ ఫర్ గ్యాలంటరీ, సర్వీస్ మెడల్స్
- యాదయ్యకు ఒక్కరికే రాష్ట్రపతి గ్యాలంటరీ అవార్డు
- 2022లో సాహసోపేతంగా నేరస్తులను పట్టుకున్నందుకు అవార్డు

హైదరాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర హోం శాఖ... పోలీస్, ఫైర్ సర్వీసెస్, హోంగార్డ్స్, మిగతా..2లో

## మళ్లీ డిప్యూటీ సీఎం పగ్గాలు..? మనీశ్ సిసోడియా సమాధానం ఇదే..!



- సుప్రీంకోర్టు సిసోడియాకు బెయిల్ ఇవ్వడంతో ఈ నెల 9న ఆయన విడుదలయ్యారు
- మళ్లీ డిప్యూటీ సీఎం పగ్గాలు చేపడతారంటూ రాజకీయ వర్గాల్లో తెగ చర్చ
- 'ఢిల్లీ డిప్యూటీ సీఎంగా తిరిగి బాధ్యతలు చేపడతారా..?' అని విలేకరు ఆప్ నేతను ప్రశ్నించారు

ఢిల్లీ : ఢిల్లీ మద్యం కేసులో అరెస్టై దాదాపు 17 నెలలకు పైగా జైలు జీవితం అనుభవించిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కీలక నేత మనీశ్ సిసోడియా ఎట్టకేలకు విడుదలైన విషయం తెలిసిందే.

# జగన్ ధీమాతో ఉన్నారా... తమిళనాడు ఎలక్షన్ రిజల్ట్ మాదిరి !?

- జగన్ ఓటమి నుంచి రెండు రోజుల వ్యవధిలోనే తేరుకున్నారు
- 151 సీట్లు ఎక్కడ 11 సీట్లు ఎక్కడ
- టీడీపీ కూటమికి ఎవరూ ఊహించని విధంగా 164 సీట్లు
- టీడీపీ కూటమి ఫెయిల్ అయి 2029 నాటికి తమ చేతికి అధికారం దక్కుతుంది అని జగన్ అంచనా
- 40 శాతం ఓటు షేర్ తో టీడీపీ 23 సీట్లను గెలుచుకుంది



అమరావతి: వైసీపీ అధినేత జగన్ అయితే భారీ ఓటమి నుంచి రెండు రోజుల వ్యవధిలోనే తేరుకున్నారు. 151 సీట్లు ఎక్కడ 11 సీట్లు ఎక్కడ. అయినా ఆయన ఫలితాలు వచ్చిన మిగతా..2లో

# నేడే ఉచిత గుండె వైద్య శిబిరం





యాడికి (శుభోదయం న్యూస్) : మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ యాడికి మరియు ఏ తిమ్మాపురం యూత్ ఆధ్వర్యంలో పెద్దవడుగూరు మండలం ఏ. తిమ్మాపురం గ్రామంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఉచిత గుండె వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. మార్క్ హాస్పిటల్, అనంతపురం వారి సహకారంతో ఎ.తిమ్మాపురం గ్రామంలోని స్కూలు నందు ఈ ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు వైద్య శిబిరం లో పరీక్షలు చేస్తారని తెలిపారు.ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, ఈసీజీ, 2 డి ఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని తెలియజేశారు. గుండెనొప్పి, గుండె దడ, ఆయాసం, ఛాతిలో బరువుగా ఉండడం, కళ్ళు తిరగడం, గుండెలో మంట ఉండటం, కాళ్లు వాపు రావడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం వంటి సమస్యలతో బాధపడేవారు ఈ శిబిరానికి హాజరయ్యి పరీక్షలు చేయించుకుని వైద్యులచే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కావున ఈ సదావకాశాన్ని ఏ. తిమ్మాపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలియజేశారు. ఈ క్యాంపులో తమ పేర్లు నమోదు చేసుకోవాలి అనుకునేవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి. పర్లపాటి మహేంద్ర 8463916272 పసుల సురేష్ 8309833934 కోనాపురం లక్ష్మీనారాయణ 77027 36976

## జాతీయ రహదారి భూసేకరణ పూర్తి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మంథని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జాతీయ రహదారి కోసం చేపట్టాల్సిన భూసేకరణ పెండింగ్ ధరణి సమస్యలు వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి హనుమా నాయక్ తో కలిసి రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మండలంలోవరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత రైతులు కలెక్టర్ వద్దకు ఆర్బిట్రేషన్ వచ్చే విధంగా చూడాలని భూ సేకరణ పూర్తిచేసిన భూమిని వెంటనే జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.అనంతరం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద అదనపు కలెక్టర్ ఆర్డీఓ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో మంథని మండల తహసిల్దార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచం వినియోగించాలి

### జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్):జిల్లాలోని కల్లుగీత కార్మికులు ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచాన్ని వినియోగించాలని జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి అన్నారు.బుధవారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి పెద్దపెల్లి మండలంలోని పెద్ద కాలువల గ్రామంలో గీత కార్మికులకు గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.అనిల్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి మాట్లాడుతు రాక్ మౌంటెన్ నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కలుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని దీని వినియోగం విధానం మెలుకువులను నేర్పించడం జరుగుతుందని అన్నారు.గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు బారిన పడకుండా వారి వృత్తిని కొనసాగించేందుకు అవగాహన కల్పిస్తున్నామని కాటమయ్య రక్షణ కవచం సురక్షిత పరికరం అని దీని వల్ల చెట్టు ఎక్కే వారికి ప్రమాదం తగ్గుతుందని సురక్షితమైన పని వాతావరణం ఏర్పడుతుందని అన్నారు ఈ రోజు మొత్తం 35 మంది గీత కార్మికులకు శిక్షణ అందించామని ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి చూపించిన గీత కార్మికులకు అధికారులకు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ ఎం శిరీష ఎస్ఐ లు జీవన్ రెడ్డి పావని కానిస్టేబుల్ లు సంతోష్ కృష్ణ వనిత దిలీప్ పెద్దపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొమురయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ క్యాంప్ ఆఫీస్ లో జెండాను లేఖను అందజేసిన తపాలా సిబ్బంది



రామగుండం, (శుభోదయం న్యూస్): హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ క్యాంప్ ఆఫీస్ కి వెళ్లి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ గోదావరిఖని శ్రీనాథ్ రెడ్డి, గోదావరిఖని పోస్టుమాస్టర్ వేణుగోపాల్ మరియు ఇతర తపాలా సిబ్బంది కలిసి జాతీయ జెండాను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షేకవత్ ఉత్తరాన్ని బట్వాడా చేయడం జరిగింది.

## జాతీయ గీతాలాపన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ శ్రేణులు



రామగుండం, (శుభోదయం న్యూస్): స్థానిక అడ్డగుంటపల్లి అబ్దుల్ కలాం విగ్రహం వద్ద జాతీయ అధ్యక్షులు నడ్డా సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు రామగుండం నియోజకవర్గంలోని అడ్డగుంటపల్లి లో పార్టీ శ్రేణులు జాతీయ గీతాలాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా భారతీయ జనతా పార్టీ ఎస్సి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కొండేటి శ్రీధర్ ఎక్స్ ఎమ్మెల్యే పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను తలుచుకుంటూ జాతీయ జెండా చేత పట్టుకొని వారిని స్మరించుకుంటూ బావి భారత తరాలకు వారిని స్ఫూర్తి



అందించాలని సంకల్పంతో అరగదీయంగానే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి భారతీయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఇంటిపైన జెండా ఎగరవేయాలని వారు సూచించారు 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులను మర్చిపోయిందని వారి గుర్తులు లేకుండా చేసిందని భారతీయ జనతా పార్టీ వారిని స్మరించే కార్యక్రమం మొదలు పెట్టిందనిప్రతి భారతీయుడు వారి స్ఫూర్తికి అనుగుణంగా వారి అడుగుజాడల్లో నడుస్తూ ఈ దేశాన్ని ముందుకు తీసుకుపోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివాజీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమవారం లావణ్య అరుణ్ కుమార్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు జక్కుల నరహరి, పెద్దపల్లి రవీందర్, సులువ లక్ష్మీ నరసయ్య, మూకిరి రాజు, మాదాసు సుధాకర్, పిడుగు కృష్ణ, సునీల్, సురేందర్, ఎత్తిరాజు సురేష్, అందే రాజ్ కుమార్, గోపగాని నవీన్ గౌడ్, మహేష్, సులువ పద్మ, డాక్టర్ లక్ష్మీవాని, కుమ్మస్వామి, జనగామ శివరాం, గుర్రం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## భర్త, అత్తమామల వేధింపుల పై కేసు నమోదు

ఎల్లారెడ్డి(శుభోదయం న్యూస్ ):-మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గడ్డం ప్రియాంక, బాలాజీ నగర్ తండాకు చెందిన రత్నవత్ నటరాజ లు ప్రేమించుకొని ఏడు నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే గత కొన్ని నెలల నుండి ప్రియాంక భర్త నటరాజ్, మరియు అత్త జున్ను,మామ హరి లు పెళ్లి సమయంలో ఎలాంటి కట్నం ఇవ్వలేదని వేదిస్తున్నారు.ఇప్పుడు వర కట్నం తీసుకురావాలని ఆమెను బూతు మాటలు తిడుతూ కొడుతున్నారు. కట్నం తేకుంటే ఇంట్లోంచి వెళ్ళిపొమ్మని వేధిస్తున్నారు.వేధింపులు భరించలేక ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నదని పోలీసులు తెలిపినారు.

## ముందస్తు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ సందర్భంగా విద్యార్థులకు చేయూత



గోదావరి **(శుభోదయం న్యూస్):** గోదావరిఖని అడ్డగుంటపల్లి శ్రీరామ విద్యానికేతన్ స్కూల్లో రాజ్ ఠాకూర్ వీర అభిమాని నాంపల్లి రాజ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్న జన్మదినము పురస్కరించుకొని శ్రీరామ విద్యానికేతన్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న ఎండి ఇజహాన్ పి శాలెం. పదవ తరగతి. విద్యార్థిని విద్యార్థులకు రామగుండం శాసనసభ్యులు విద్యార్థిని విద్యార్థులకు 1116 / రాజ్ ఠాకూర్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని చదువులో కూడా మంచి మార్కులు వస్తే మళ్లీ వచ్చే జన్మదినానికి 5000 రూపాయల బహుమతి ఇస్తానని తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య., శ్రీరామ విద్యానికేతన్ కరస్పాండెంట్ సూర్యదేవర జ్యోతి., సంతోష్., తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ పెట్రో కార్, హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాలను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ అడ్మిన్



రామగుండం (శుభోదయం న్యూస్):పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. (ఐజి) ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమీషనరెట్ మంచిర్యాల జోన్ పరిధిలోని పెట్రో కార్, రక్షక్ మరియు హైవే పెట్రోలింగ్ పోలీసు వాహనాల పనితీరు వాటి నిర్వహణను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ గారు, బెల్లంపల్లి ఎం,టి.ఓ సంపత్ తో కలిసి ఈరోజు పెట్రో కార్ ,హై వే పెట్రోలింగ్ వాహనాలను పరిశీలించారు. వాహనల పనితీరు, నిర్వహణ, ట్యాబ్స్ పనితీరు, విహెచ్ఎఫ్ సెట్ పనితీరు, జిపిఎస్ పనితీరు, టూల్ కిట్స్ తనిఖీచేసి వారు నిర్వహిస్తున్న విధుల గురించి డ్రైవర్స్ ని డీసీపీ అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డిసీపీ గారు మాట్లాడుతూ మంచిర్యాల జోన్ లలోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో గల పోలీస్ వాహనాలు నిరంతరంగా వివిధ ప్రజాసేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను నెలవారీగా సమర్పించాలని మోటార్ వాహనాల అధికారులకు, ఇతర అధికారులకు తెలియజేశారు.వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. విధులలో ఉన్నపుడు పోలీసు యునిఫామ్ తప్పని సరిగ ధరించాలి. డ్రైవింగ్ సమయంలో ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ ధరించండి.ఎట్టి పరిస్థితులలో మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దని మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు. వాహనాన్ని ప్రభుత్వ విధులకు మాత్రమే వినియోగించాలి. పోలీసు వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ, టైర్లు, అద్దాలు, ఇంజిన్, మైక్, లూబ్రికెంట్లు, బ్రేకులు మరియు జిపిఎస్ వ్యవస్థను నిరంతరం తనిఖీ చేయాలి. పెట్రో కార్ వాహనంలలో ఫస్ట్ ఎయిడ్ కిట్, డ్రాగన్ లైట్, రోప్స్, కోన్స్, క్రైమ్ ప్రొటాక్ట్ రిబ్బన్, రైట్ గేర్ కిట్( హెల్మెట్, స్టోన్ గార్డ్, లాఠీ, బాడీ (ప్రొటెక్టర్) లు తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. పెట్రోల్ వెహికల్, హైవే పెట్రోలింగ్ వెహికల్ మూమెంట్ ని ఐటీ కోర్ టీమ్ మరియు సిపిఆర్ టీమ్ ఎప్పుడు గమనిస్తూ ఉంటాయని తెలిపారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించినట్లయితే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## విద్యుత్ శాఖలో మెరిట్ కం సీనియార్టీ విధానం రద్దు చేయాలి

### భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల దుర్గయ్య...



యాదాద్రి భువనగిరి జిల్లా, (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని ఎస్వీ హెూటల్ లో జరిగిన భువనగిరి డివిజన్ ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం లో విద్యుత్ శాఖ లో మెరిట్ కం సీనియర్టీ విధానాన్ని రద్దు చేయాలనీ ఎస్సీఎస్టీ ఉద్యోగ



సంఘం సభ్యులు ఏక గ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది, విద్యుత్ ఉద్యోగులు భువనగిరి డివిజన్ అధ్యక్షులు ఎస్ జైపాల్,వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల దుర్గయ్య మాట్లాడుతూ..... 2003 నుండి రాజ్యాంగం ప్రకారం ఉన్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు లో ఉన్న దానిని కుట్ర పూరితంగా కొన్ని సంఘాలు ఎస్సి ఎస్టీ ఉద్యోగులకు వచ్చే ప్రమోషన్ లను చూసి ఓర్వలేక ఇలా చేస్తున్నాయి కాబట్టి విద్యుత్ శాఖ యాజమాన్యం ఎస్సి ఎస్టీ లకు అన్యాయం జరుకుండా చూడాలని కోరినారు, అలాగే ఇదే విషయంపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 21 ఆగష్టు అనగా బుధవారం రోజున విద్యుత్ సౌధ వద్ద మహా ధర్నా ద్వారా ఎస్సి ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సత్తా చాటుతామని అన్నారు ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు రవీందర్ ప్రధాన కార్యదర్శి బోట్ల రాజేష్, కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా నాయకులు జేఏవో మల్లేశం మరియు విద్యుత్ ఉద్యోగ నాయకులు,సభ్యులు పాల్గొన్నారు.

## గూడెపు బాబు పార్ధీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన.....

### మరిగడ్డిమేస్త్రి సంఘం యూనియన్ భవన నిర్మాణ కార్మికులు.....



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : అడ్డగూడూర్ మండల కేంద్రంలో గల భవన నిర్మాణ కార్మికులు తమ తోటి తాపీ మేస్త్రి గూడెపు బాబు ఇటివలే గుండెపోటుతో ఆకాల మరణం పొందడం జరిగింది.అందుకుగాను గూడెపు బాబు పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు రూపాయలు 5 వేలు మర్రిగడ్డ తాపీ మేస్త్రి సంఘం యూనియన్ భవన కార్మికులు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్రిగడ్డ తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు పనికెర సత్తయ్య, ఉపాధ్యక్షులు బోడ పాండు, సభ్యులు గజ్జెల్లి రవి,గజ్జెల్లి క్రిష్ణ,గూడెపు కొమిరెల్లి,బోడ నర్సింహ,గూడెపు ఎల్లయ్య,గూడెపు ఈదయ్య, చుక్క అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



మెదక్, **(శుభోదయం న్యూస్):**ఈనెల 18 న మెదక్,తూప్రాన్ పట్టణాలల్లో జరిగే పద్మశాలి సంఘం ఎన్నికల్లో సభ్యత్వమున్న పద్మశాలీలు తమ తమ ఓటు హక్కును వినియోగించుకుని సంఘం అభివృద్ధికి దోహదపడాలని మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మ్యాకల జయరాములు నేత,యునైటెడ్ అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనం నర్సింలు నేత బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణాలో మొత్తం 100 ఏర్పాటు చేయడం జరిగిందని,మన యొక్క హక్కుగా మనందరం కదలాల్సిన రోజు ఆసన్నమైందని పేర్కొన్నారు.ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా వచ్చి తమ విలువైన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు.పోలింగ్ ఉదయం 7 గంటలక నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందని,అదే సమయంలో ఓటు వేయాల్సి ఉంటుందని,ఓటు వేసే సమయంలో పోలింగ్ సిబ్బందికి తమ సభ్యత్వ రశీదు,ఆధార్ కార్డును చూపించాలన్నారు.తెలంగాణా లో 33 జిల్లాల్లో అన్ని గ్రామాలలో 48 వేల 315 ఓటర్లు సభ్యత్వం పొందారని,రాబోయే రోజుల్లో మన ఓటు ద్వారా పద్మశాలీలకు మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత దేశంలో మొట్ట మొదటి పద్మశాలి సంఘానికి ఏ కులానికి లేని విధంగా మనం చరిత్రను సృష్టించాలన్నారు.పద్మశాలి సంఘం ఎన్నికల్లో ఇద్దరు ముద్దుబిడ్డలు బూర మల్లేశం,వల్లకాటి రాజ్ కుమార్ లు పోటీలో ఉంటున్నట్లు వారు వెల్లడించారు.గతంలోపద్మశాలీల ఐక్యత కోసం కోరుట్ల బయలు దేరామని,అదే స్ఫూర్తితో పోలింగ్ రోజు మనమంతా స్వచ్ఛందంగా పోలింగ్ బూతులకు వెళ్లి అమూల్యమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## అక్రిడేషన్ తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో **(శుభోదయం న్యూస్):**డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు మనసాని కృష్ణారెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు మోటాపలుకుల వెంకట్ ఆదేశాల మేరకు రామగిరి మండలం డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి కుమార్ మరియు ఉపాధ్యక్షుడు కన్నూరి రాజు ఆధ్వర్యంలో రామగిరి డిజేఎఫ్ జర్నలిస్టులు మంగళవారం రోజు స్థానిక రామగిరి నాయబ్ తహసీల్దార్ యజ్ఞంభట్ల మానస కి వినతి పత్రం అందజేశారు వినతి పత్రం లో అక్రిడేషన్ తో సంబంధం లేకుండా జర్నలిస్టులకు ఇంటి స్థలం తో పాటు ఇండ్ల స్థలాలు కేటాయించాలని విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రయివేట్ స్కూల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇవ్వాలని అక్రమ కేసుల నుండి రక్షణ కలిపించాలని నాయబ్ తహసీల్దార్ కు ఇచ్చిన పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కన్నూరి రాజు ప్రధానకార్యదర్శి బోయిని ప్రసాద్ కోశాధికారి పెయ్యాల రమేష్,సభ్యులు సిద్ధం ప్రదీప్ కుమార్ దాసరి భరత్ ఐలి సాయి కృష్ణ మరికొందరు పాత్రికేయులు పాల్గొన్నారు.

# 85 మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ

## ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ):గాజాకు నియోజకవర్గం. 78 గణతంత్ర స్వాతంత్ర దినోత్సవం హర్ ఘర్ తిరంగా... ఇంటింటా జాతీయ జెండా అనే నినాదంతో 85 మీటర్లు జాతీయ పతాకాన్ని హై స్కూల్ విద్యార్థులతో పురవీధుల్లో ఊరేగించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర



కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్) పాల్గొని మాట్లాడుతూ ఎంతోమంది మహనీయులు ప్రాణ త్యాగముతోనే మనకు ఈ స్వాతంత్రం వచ్చిందని హై స్కూల్ యాజమాన్యం చేపట్టిన చక్కటి కార్యక్రమంలో నన్ను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందనిఅన్నారు .ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ నర్సింగరావు, కో కన్వీనర్ లకరాజు సోమరాజు, టిడిపి వార్డు అధ్యక్షులు రాజన్ రాజ్, కాదా శీను జిల్లా కార్యదర్శి కళ్లేపల్లి శ్రీనివాస్ వర్మ, బోండా ఎల్లాజీ, బల్రెడ్డి నాగేశ్వరరావు,సాయి వర్మ, కళ్యాణ్ చక్రవర్తి,దినేష్ వీహార్,హై స్కూల్ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, స్కూల్ యాజమాన్యం, మరియు కూటమి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిద్దోటం మండల ఎస్సై చిరంజీవికి ఘనంగా సత్కారం చేసిన జనసేన కార్యకర్తలు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్ ):సిద్ధవటం మండల ఎస్సైగా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన మండల ఎస్సై చిరంజీవిని బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో మండల ఎస్సై చిరంజీవికి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీ నేత బాబి మాట్లాడుతూ మండల ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన చిరంజీవి గతంలో అట్లూరు నందు పని చేశారని అందరికీ సుపరిచిత వ్యక్తి,అనిప్రతి ఒక్కరుగ్రామంలో ఏ సమస్య లేకుండా అందరూ శాంతి భద్రత విషయంలో సహకరించాలనితెలియజేశారుమన కూటమి ప్రభుత్వం వచ్చాక, అధికారుల మార్పిడి సహజమే అని గతంలో ఇక్కడ పనిచేసిన మండల ఎస్సై పెద్ద ఓబన్న మండల పరిధిలో ఎలాంటి సమస్య లేకుండా అంకితభావంతో పని చేశారని తెలియజేశారు బాధ్యతలు తీసుకున్న మండల ఎస్సై మండలంలో ఎలాంటి సమస్య తీర్చిదిద్దాలని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఏ చిన్న వెంకటయ్య విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధవటం ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన చిరంజీవి



సిద్ధవటం, (శుభోదయం న్యూస్ ): పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పమన్నారు సిద్ధవటం మండలంలో శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు మండల వ్యాప్తంగా ఏమైనా సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్కు తెలపాలన్నారు అట్ల తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు క్రికెట్ బెట్టింగ్ మట్కా జూదం కోడిపందెం లాంటి సమాచారం ఉంటే పోలీసులకు వెంటనే తెలపాలున్నారు అనవసరంగా గొడవలు చేసుకుంటే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పమన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ శ్రీనివాసులు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతపురం హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్



అనంతపురం జిల్లా(శుభోదయం న్యూస్ ):ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి / ఎయిడ్స్ నిర్మూలన మరియు నియంత్రణ మండలి మరియు అనంతపురం హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు "మీకు తెలుసా "ఐ ఈ సి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం చిలమత్తూరు సబ్ సెంటర్ లో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మెడికల్ ఆఫీసర్ డా.రామకృష్ణ మాట్లాడుతూ హెచ్ఐవి మరియు లైంగికంగా సంక్రమించే అంటువ్యాధులగురించిన సమాచారాన్ని అందించారు. రాష్ట్రంలో ఇంటెన్సిఫయిడ్ ప్రచార కార్యక్రమాన్ని "మీకు తెలుసా ?" అన్న నినాదంతో ఏపి శాక్స్ చేపడుతోంది. జిల్లాలో క్రొత్తగా హెచ్.ఐ.వి కి గురయ్యే బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోందని అందుకే అనుమానం ఉన్నవారంతా తప్పనిసరిగా



హెచ్.ఐ.వి రక్త పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. అలాగే చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం డీ.ఆర్.పి రమేష్ యాదవ్, మాట్లాడుతూ హెచ్ ఐ వి వ్యాధి ఎలా వస్తుంది,ఎలా రాదు ఒక వేళ హెచ్.ఐ.వి పాజిటివ్ అయితే ఏ.ఆర్.టి సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా మందులు తీసుకుని ఈ వైరస్ నుండి పూర్తిగా కోలుకొని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. హెచ్.ఐ.వి సోకిన వారి పట్ల ప్రేమతో కలసి మెలసి జీవించాలని వారిని వివక్షతకు గురిచేయకుడదని అలాగే హెచ్ఐవి మరియు ఎయిడ్స్ (ప్రివెన్షన్ కంట్రోల్) యాక్టు -2017 గురించి, 1097 టోల్ ఫ్రీ నెంబరు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా.రామక్రిష్ణ, డీ.ఆర్.పి రమేష్ యాదవ్,జోనల్ సూపర్వైజర్ వెంకట్, ఎం.పి.హెచ్.ఏ పద్మావతి, కవిత,లింక్ వర్కర్స్ హరి,రాజశేఖర్, చైతన్య టి ఐ ఎన్ జి ఒ పి ఎం తిప్పేస్వామి, ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ లలిత, సునిత, రాధ, ఓ ఆర్ యు సన్నీరమ్మా,ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

# నూతన కేఫ్ మరియు గృహప్రవేశ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి



యాడికి (శుభోదయం న్యూస్ ):తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి యాడికి మండలం కేంద్రంలో పలు శుభకార్యాలకు హాజరయ్యారు.ముందుగా స్థానిక గుత్తి రోడ్డులో గల లక్ష్మి ప్రియ థియేటర్ పక్కన ఉన్న టీ



డాట్ కాం హోటల్ ని ప్రారంభించారు.అనంతరం బుగ్గ రోడ్డు లోని బద్దెల రాముడు గృహప్రవేశానికి హాజరై బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ చవ్వా గోపాల్ రెడ్డి, మాయకుంట్ల నారాయణస్వామి, రవి కుమార్ రెడ్డి, నరసింహ చౌదరి, వెలిగండ్ల ఆదినారాయణ, గండికోట లక్ష్మణ్,తాంద్ర విక్రమ్, బొట్టు నాగ శేఖర్, మధురాజు,మహమ్మద్ రఫీ, కోడూరు నీలకంఠారెడ్డి,తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ చౌర్యం.. సామాజిక నేరం

## మండలంలో ముమ్మరంగా విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు



రెంటచింతల(శుభోదయం న్యూస్): విద్యుత్ చౌర్యానికి అడ్డుకట్ట వేయడంతో పాటు వినియోగాన్ని పరిశీలించేందుకు ఆ శాఖ విజిలెన్స్ విభాగం తనిఖీలను ముమ్మరం చేసింది. బుధవారం మండలంలోని మల్లవరం, పాల్వాయి, మంచికల్లు, పశర్లపాడు, సత్రశాల, తుమ్మకోట, రెంటచింతల సెక్షన్ లలో డిపిఇ డివిజన్ విజిలెన్స్ విభాగం ఉద్యోగులు బృందాలుగా ఏర్పడి ఒకేసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ విస్తృత తనిఖీల్లో 51 మంది అధికారులు,185 మంది సిబ్బంది, 51 బృందాలుగా ఏర్పడి 4956 విద్యుత్ సర్వీసులు తనిఖీ చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. సూర్య ప్రకాష్ (డిపిఇ) ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. హరిబాబు తనిఖీల అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తెలిపారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా కరెంట్ వినియోగిస్తున్న 100 మందిపై కేసులు నమోదు చేసి రూ.5.94 లక్షల అపరాధ రుసుం విధించినట్లు వారు తెలిపారు. విద్యుత్ చౌర్యం కేసులు అక్కడక్కడ 7 మాత్రమే ఉండగా, అత్యధికంగా అధిక లోడు వినియోగిస్తున్నవే 67 వరకు ఉన్నాయన్నారు. గతంలో పోల్చుకుంటే ప్రజలకు విద్యుత్ అవసరాలు పెరిగి ఎక్కువగా విద్యుత్తు వినియోగించుకుంటున్నారని, దానికి అనుగుణంగా లోడు పెంచుకోవాలన్న అవగాహన లేకపోవడంతో అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తోందన్నారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరంగా పరిగణించి నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వినియోగించినా, చౌర్యం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ వినియోగంపై నిఘా పెట్టి తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. వినియోగించే లోడుని బట్టి సరఫరా ఉంటుందని, అదనపు లోడు వాడకం వల్ల స్థానిక ట్రాన్స్ఫార్మర్ల వద్ద సమస్యలు తలెత్తడం, సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్న విషయాన్ని వినియోగదారులు గుర్తించాలన్నారు. వాడకం పెరిగితే ఎవరికి వారు ముందుగానే తమకు లోడ్ పెంచాలని దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని, ఎలాంటి కేసులు,జరిమానాలు ఉండవని తెలిపారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడటం చట్టరీత్యా నేరమని, విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను పూర్తి వివరాలతో 9440812263,9440812360,9440812361 నెంబర్లకు నేరుగా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించవచ్చని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. తనిఖీల్లో డీఈఈలు ఎం. రవికుమార్,కె. రవికుమార్,టి. వీరేశ్వర రావు,ఏఈ చంద్రశేఖర్, ఆపరేషన్ ఏఈ షేక్ మస్తాన్ వలి, మండల లైన్ ఇన్స్పెక్టర్ ఆచారి తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# .ఒప్పిచర్ల ఇన్ ఛార్జ్ సర్పంచ్ గా గంగనపల్లి పుష్పలత, వెంకట శివరావు బాధ్యతలు స్వీకరణ



కారంపూడి మండలం,(శుభోదయం న్యూస్ ): ఒప్పిచర్ల గ్రామ ఇన్ చార్జ్ సర్పంచ్ గా బుధవారం పంచాయతీ కార్యాలయంలో గంగనపల్లి పుష్పలత, వెంకట శివరావు బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్ గా రామిదేని లక్ష్మీ, అంజయ్య అనివార్య కారణాలవల్ల సర్పంచ్ గా సెలవు పెట్టడంతో ఇంచార్జ్ సర్పంచ్ గా గంగుపల్లి పుష్పలత, వెంకట శివరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నాయకులు ,ప్రజలు తమను ఇన్ చార్జ్ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకుగాను ప్రతి ఒకరికీ కృతజ్ఞతలు తెలిపారు. తాను పదవికి వన్నె తెస్తూ గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ ప్రభుత్వం పథకాలు అందేలా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంగులూరి. పుల్లయ్య, పంగులూరి. అంజయ్య, వున్నం లక్ష్మీనారాయణ, మాదల సత్యనారాయణ, కొండపల్లి పెద్ద అప్పారావు, చప్పిడి రాము, గోళ్ళ సురేష్ యాదవ్, బొల్లినేని శీను, ఇరుకులపాటి శ్రీను, పిన్నెల్లి అనంత రామయ్య, కేసనపల్లి కృష్ణబాబు, మాచర్ల అన్నమయ్య, దేవండ్ల ఈశ్వరమ్మ, కర్నాటి సీతారామాంజనేయులు, ఉన్నం శేషమ్మ, బొమ్మిన బోయిన లింగమ్మ, వీర్ల రమణ పంగులూరి లక్ష్మయ్య, చిరుమామిళ్ల శ్రీను, బొల్లినేని హరికృష్ణ, బండారు కిరణ్, ఒప్పిచర్ల పంచాయతీ సెక్రెటరీ భువనేశ్వర్ రెడ్డి, విఆర్ఓ కోటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారంపూడి మండలంలోని పలు పాఠశాలల్లో మరియు తండాలలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు




కారంపూడి మండలం,(శుభోదయం న్యూస్ ):హైకోర్టు ఆదేశాల మేరకు గురజాల సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాసరావు మరియు జూనియర్ సివిల్ జడ్జి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో కారంపూడి మండలంలోని పలు పాఠశాలల్లో మరియు తండాలలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కారంపూడి తండాలోని న్యాయవిజ్ఞాన విజ్ఞాన అవగాహన సదస్సు ముందుగా నిర్వహించారు ఈ సందర్భంగా రాజ్యాంగబద్ధంగా వారికి కల్పించాల్సిన భద్రత హక్కులు మరియు



వెనుకబడిన వారికి ప్రతి ఒక్కరికి రాజ్యాంగబద్ధమైన తీర్పులు మరియు చట్టము వాటిపై అవగాహన నిర్వహించారు అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాల సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలో సరైన వసతులు లేక మరియు స్కూల్ సిబ్బంది పనితీరుపై వారు పలు సూచనలు జారీ చేశారు మెనూ ప్రకారం బాలికలకు భోజనం ఏర్పాటు జరగలేదని ఫ్యాన్ లు సరిగ్గా లేవని .కోడిగుడ్లు ఇవ్వట్లేదని దాదాపుగా రెండు సంవత్సరాలుగా వందల సంఖ్యలో స్కూలు హాస్టల్ నందు ఏఎన్ఎం లేకపోవడం మరియు భోజనం వసతి మరియు ఇతర సదుపాయాలు సరిగా లేదని ఫిర్యాదులు చేసిన బాలికలపై వ్యక్తిగత దూషణలు దిగడం లాంటి వాటిపై ప్రిన్సిపాల్ మరియు సిబ్బందికి విచ్చేసిన సీనియర్ న్యాయమూర్తులు న్యాయవాదులు పలు హెచ్చరికలు జారీ చేసి ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని వారికి తెలియజేశారు అనంతరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ పక్కన ఉన్న వికలాంగుల స్కూలు సందర్శించి స్కూల్లో వసతులు భోజన సదుపాయాలు ఇలాంటి వాటిపై స్కూల్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు ప్రతి పిల్లవాని పట్ల ప్రేమ పూర్విత వాతావరణం నెలకొల్పాలని ఇనాటి బాలలే రేపటి పౌరులు రానున్న భారత దేశ కీర్తి ప్రతిష్టని ప్రగతి ని కాపాడేవారే నని ప్రతి ఒక్కరికి న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తద్వారా ప్రశాంతమైన జీవితం ప్రశాంతమైన వాతావరణ నెలకొల్పుతోందని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ సీనియర్ సివిల్ జడ్జి వై శ్రీనివాస్ రావు. జూనియర్ సివిల్ జడ్జి వీర వెంకట సత్యనారాయణ. సీనియర్ న్యాయవాదులు కొంగర హరి సత్యనారాయణ. శ్రీనివాస్ రెడ్డి. ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి. పిహెచ్సి సిబ్బంది ఎమ్ రమ్య. కే లక్ష్మీ. మౌనిక. మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి నూతన ఎస్ఐగా ఎం. వాసు బాధ్యతలు




కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్ ): కారంపూడి నూతన ఎస్ఐగా ఎం. వాసు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. నెల్లూరు జిల్లాలో విధులు నిర్వహిస్తుండగా... బదిలీపై పల్నాడు జిల్లా కారంపూడి పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన అమిర్ బదిలీ అయ్యారు. నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఎం.వాసు మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రతి ఇంట జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటుకోండి...

## బిజెపి రాష్ట్ర నాయకులు షేక్ బాబ్జాన్



నంబులపూలకుంట, (శుభోదయం న్యూస్ ):ప్రధానమంత్రి మోదీ పిలుపుమేరకు ఆగస్టు 15వ తేదీన కదిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలలోని ప్రతి ఇంటిలో జాతీయ పతాకమును ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్జాన్ తెలిపారు. ఈ సందర్భంగా హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమములో భాగంగా ఈ దేశ ప్రధాని ఆదేశాల మేరకు కదిరి నియోజకవర్గం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, ఉపాధ్యాయులకు,విద్యార్థులకు తెలియజేయడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, సమరయోధుల త్యాగాలను స్మరించుకొని, వారి అడుగుజాడల్లో నడుస్తూ, నాడు భారతదేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందని తెలిపారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరిలో దేశభక్తిని నింపడమే కాకుండా, స్వాతంత్ర సమరయోధుల కోసం తెలియజేయడం ఎంతో అవసరమని వారు తెలిపారు. మహోజ్వాల చరిత్ర కలిగిన మన దేశ సమగ్రత కాపాడటం మనందరి కర్తవ్యం అని తెలిపారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయమని తెలిపారు. మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేక గర్వకారణమని తెలిపారు. ప్రతి ఇంటిపై ప్రతి కార్యాలయం పై మన త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు మన జాతీయ భావాన్ని కల్పిస్తాయని, స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందించిన తెలుగుదేశం నాయకులు



తనకల్లు, (శుభోదయం న్యూస్): సత్య సాయి జిల్లా కదిరి నియోజవర్గం తనకల్లు మండలం బాలసముద్రం ఎస్సీ కాలనీకి చెందిన తెలుగుదేశం కార్యకర్త జమ్ము రామాంజినేయులు నిన్నటి రోజు ఆరోగ్యం సరిగా లేక మరణించాడు. రామాంజనేయులు మరణించటం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని టీడీపీ నేతలు అన్నారు .అనంతరం రామాంజినేయులు కు నివాళులర్పించారు. అంతక్రియల కోసం పదివేల రూపాయలు సహాయం చేశారు .ఈ విషయాన్ని కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి వారి కుటుంబాన్ని ఆదుకుండే విధంగా చూస్తామని తెలుగుదేశం పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందన్నారు . కార్యక్రమంలోమాజీ సర్పంచ్ గోవిందు, జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు సోంపాలెం నాగభూషణ ,క్లస్టర్ ఇంచార్జి మల్లికార్జున, సీనియర్ నాయకుడు మల్లెపూల రవి ,బూత్ కన్వీనర్ సుబ్బయ్య ,చిన్న కుల్లయ్యప్ప ,జిల్లా వాల్మీకి అధ్యక్షుడు మల్లెం అశోక్, తమ్మిశెట్టి మల్లికార్జున, జమ్ము శివ రాము తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పర పాలకుల దాస్య శ్రుంఖలాల కింద భారతదేశం నలిగిపోతుంటే వందేమాతరం అనే విప్లవ నినాదంతో ఎందరో మహనీయుల బలిదానాలతో, ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాలతో భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగేలా ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. ఆ మహాత్ముల, ఆ మహనీయుల చరిత్రలు ఈ తరం వారికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## న్యూ శ్రీకృష్ణ ఫ్లెక్స్ ప్రింటింగ్ ను ప్రారంభించిన దద్దాల మంజు భార్గవి



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కనిగిరి పట్టణం పరిధిలోని తీగలగొంది లో నూతనంగా ఏర్పాటు చేసిన "న్యూ శ్రీకృష్ణ ఫ్లెక్స్ ప్రింటింగ్ " ను కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ గారి సతీమణి దద్దాల మంజు భార్గవి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా రిబ్బన్ కటింగ్ చేసి తధనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి హనుమంతునిపాడు మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాస రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు సూరసాని మోహన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, దద్దాల రాములు,యారవ వెంకటరెడ్డి, చందా నర్సారెడ్డి ,ప్రొప్రియేటర్ బొల్లా పెద్ద నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన సిఐ రామానాయక్

గుంట గాని పేతురు,

(సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు)




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి, పేదల పక్షాన నిలిచి, పామూరు మండలంలోని ఎన్నో వివాదాలను (చట్ట పరిధిలో) చాకచక్యంగా పరిష్కరించి మంచి గుర్తింపు తెచ్చుకున్న సీఐ రామానాయక్ అభినందనీయుడని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంట గాని పేతురు అన్నారు. మంగళవారం స్థానిక అనిల్ గార్డెన్స్ నందు జరిగిన సీఐ రామానాయక్ వీడ్కోలు సభలో ఆయన పాల్గొని ప్రత్యేకంగా ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన పేతురు. ఈ కార్యక్రమంలో బద్దిపూడి మార్కు, గుంట గాని రాంప్రసాద్, లోకసాని రవికుమార్, జగన్నాథం మల్లికార్జున, ఇశ్రాయేలు, ధనరాజు, జక్కుల లక్ష్మి, మరియమ్మ పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తూనికల అధికారుల ఆకస్మిక తనిఖీలు, పలు షాపులపై కేసులు నమోదు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): పామూరు మండలంలోని పలు దుకాణాలపై తూనికల అధికారి ఎస్.కె మొహిషిన్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి పలు దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో అడ్డరోడ్డు వద్ద రెండు షాపులపై, పామూరు పట్టణంలో ఐదు షాపులపై కేసులు నమోదు చేసి వారి నుంచి సుమారు 30 వేల రూపాయల అపరాధ రుసుము (ఆన్లైన్ ద్వారా చెల్లించారు) వసూలు చేసినట్లు తూనికల అధికారి ఎస్.కె మొహిషిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూల్ డ్రింక్స్ ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు వినియోగదారుల నుంచి ఫిర్యాదులు అందినందువల్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. వ్యాపారులు ప్రభుత్వ నిబంధ౯నలకు లోబడి చట్టబద్ధంగా వ్యాపారులు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. కాలం చెల్లిన వస్తువులు కూల్ డ్రింకులు దుకాణాలలో ఉండకూడదని, ఎమ్మార్పీ ధరలకు మించి రేట్లు అమ్మ రాదని ఆయన హెచ్చరించారు.

## శ్రీ సువర్చల సమేత ప్రభాత ఆంజనేయస్వామి వారి దేవాలయంలో జీర్ణోద్ధారణ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్)ఆగస్టు 14 : బాపట్ల పట్టణం పురాణ కాలక్షేప మండపం శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మరియు తెలుగు దేశం జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్రం కోసం సమరం చేసిన రావూరి శ్రీశైల పతి

## సీనియర్ పాత్రికేయులు రచయిత నరసింహ వర్మ





బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్):రావూరి శ్రీశైల పతి గ్రామ కరణం గా పనిచేస్తూ దేశభక్తి భావాలతో చిన్ననాటి నుండి స్వాతంత్ర ఉద్యమాలలో పాల్గొన్నారు. 1922 లో గ్రామ కరణానికి రాజీనామా చేశారు. 1929లో ప్రముఖ దేశ భక్తులు నాయకులు అయిన మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు, భారత కాంగ్రెస్ అధ్యక్షుడు సురేంద్రనాథ్ బెనర్జీ, బిపిన్ చంద్రపాల్, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య కొండా వెంకటప్పయ్య గొల్లపూడి సీతారామశాస్త్రి గౌస్ బేగ్ వంటి వారు శ్రీశైల పతి ఆతిధ్యాన్ని స్వీకరించి స్వాతంత్ర ఉద్యమానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని పొందారు. స్వాతంత్రం కోసం సమరం చేసిన రావూరి శ్రీశైల పతి రావూరి శ్రీశైల పతి గ్రామ కరణం గా పనిచేస్తూ దేశభక్తి భావాలతో చిన్ననాటి నుండి స్వాతంత్ర ఉద్యమాలలో పాల్గొన్నారు. 1922 లో గ్రామ కరణానికి రాజీనామా చేశారు. 1929లో ప్రముఖ దేశ భక్తులు నాయకులు అయిన మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు, భారత కాంగ్రెస్ అధ్యక్షుడు సురేంద్రనాథ్ బెనర్జీ, బిపిన్ చంద్రపాల్ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య కొండా వెంకటప్పయ్య గొల్లపూడి సీతారామశాస్త్రి గౌస్ బేగ్ వంటి వారు శ్రీశైల పతి ఆతిధ్యాన్ని స్వీకరించి స్వాతంత్ర ఉద్యమానికి కావలసిన ఆర్థిక సహాయాన్ని పొందారు. 1931 సంవత్సరంలో మహాత్మా గాంధీ రావూరి శ్రీశైల పతి ఇంటికి వచ్చినప్పుడు శ్రీశైల పతి మహాత్మా గాంధీజీకి ఆతిథ్యాన్ని అందించి మహాత్మా గాంధీ పిలుపుమేరకు ఉప్పు సత్యాగ్రహాన్ని, విదేశీ వస్తు బహిష్కరణ కార్యక్రమాలను చేపట్టారు. గాంధీజీ నడిచి వచ్చిన ఆ రోడ్డును అనగా తాలూకా ఆఫీస్ నుంచి భావన్నారాయణ స్వామి గుడికి వెళ్లే రోడ్డును మహాత్మా గాంధీ రోడ్డు అని నామకరణం చేశారు. శ్రీశైల పతి భార్య వెంకట లక్ష్మమ్మ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. వారి ఆస్తి క్రమేపి తగ్గిపోయిన చివరికి అంతా పోయినా ఏమాత్రం తమ దేశభక్తిని విడనాడ లేదు. స్వాతంత్రం వచ్చాక ప్రభుత్వం ఇచ్చిన భూమిని తిరస్కరించి శ్రీశైల పతి తన దేశభక్తిని చాటుకున్నారు. చెరుకూరు గ్రామంలో ఆనాడు 300 ఎకరాల భూమిని పేదలకు, కళాకారులకు ,వస్తాదులకు స్వాతంత్ర యోధుల కుటుంబాలకు, పేద విద్యార్థులకు ఆయన పంచిపెట్టారు. మిగిలిన మిగల భూమి పేదలకు పంచిపెట్టారు. ఆస్తిని మొత్తం దావధర్మాలు చేశారు. స్వాతంత్ర సమరయోధులలో రావూరి శ్రీశైలపతి ముఖ్యు లు. శ్రీశైల పతి గారు 1964 జనవరి 14న సంక్రాంతి పర్వదినాన స్వర్గస్తులయ్యారు. శ్రీశైలపతి జన్మదినం 1886 జనవరి 14న జన్మించారు. పుట్టినరోజు గిట్టిన రోజు ఒకటే కావటం విశేషం. రావూరు శ్రీశైల పతి కి సంతానం లేని కారణంగా అమరావతి ప్రాంత జమీందారు కురుగంటి నరసింహ శర్మ మనవడు నరసింహ వర్మను దత్తత తీసుకున్నారు. ఆయన సీనియర్ పాత్రికేయులుగా రచయితగా నేడు కార్యక్రమాలు జరుపుతున్నారు. శ్రీశైల పతి భార్య వెంకట లక్ష్మమ్మ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. వారి ఆస్తి క్రమేపి తగ్గిపోయిన చివరికి అంతా పోయినా ఏమాత్రం తమ దేశభక్తిని విడనాడ లేదు స్వాతంత్రం వచ్చాక ప్రభుత్వం ఇచ్చిన భూమిని తిరస్కరించి శ్రీశైల పతి తన దేశభక్తిని చాటుకున్నారు చెరుకూరు గ్రామంలో ఆనాడు 300 ఎకరాల భూమిని పేదలకు కళాకారులకు వస్తాదులకు స్వాతంత్ర యోధుల కుటుంబాలకు, పేద విద్యార్థులకు ఆయన పంచిపెట్టారు. మిగిలిన మిగల భూమి పేదలకు పంచిపెట్టారు. ఆస్తిని మొత్తం దావధర్మాలు చేశారు. స్వాతంత్ర సమరయోధులలో రావూరి శ్రీశైలపతి ముఖ్యు లు. శ్రీశైల పతి గారు 1964 జనవరి 14న సంక్రాంతి పర్వదినాన స్వర్గస్తులయ్యారు. శ్రీశైలపతి జన్మదినం 1886 జనవరి 14న జన్మించారు. పుట్టినరోజు గిట్టిన రోజు ఒకటే కావటం విశేషం. రావూరు శ్రీశైల పతి కి సంతానం లేని కారణంగా అమరావతి ప్రాంత జమీందారు కురుగంటి నరసింహ శర్మ మనవడు నరసింహ వర్మను దత్తత తీసుకున్నారు. ఆయన సీనియర్ పాత్రికేయులుగా రచయితగా నేడు కార్యక్రమాలు జరుపుతున్నారు.

## మానవత్వం చాటుకున్న బాపట్ల పట్టణ సీఐ ఆర్ అహ్మద్ జానీ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్):బాపట్ల పట్టణంలోని జి బి సి రోడ్డు లోని త్రుకలవ ఎక్కుతున్న రిక్షాని ఢీకొన్న ద్విచక్ర వాహనం.. రిక్షా మీద ఉన్న మహిళ మరియు చిన్న బాలుడుకు స్వల్ప గాయాలు కాగా అటు నుంచి వస్తున్న పట్టణ సిఐ అహ్మద్ జానీ ప్రమాదాన్ని గుర్తించి జీపు ఆపి దిగి మహిళా బాలుడిని పక్కన కూర్చోబెట్టి వారికి ఎటువంటి ఇబ్బంది లేదు అని గమనించిఅటుగా వస్తున్న ఆటో ఆపి వారిని జాగ్రత్తగా ఇంటి దగ్గర దింపమని వాహనదారుడికి చెప్పి స్కూటీ పై రాష్ డ్రైవింగ్ తో వస్తున్న వారికి మరలా ఇలాంటి సంఘటనలు రిపీట్ అయితే ఉపేక్షించే ప్రసక్తే లేదు అని కౌన్సిలింగ్ ఇచ్చి ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం కలగకుండా చూసి ట్రాఫిక్ అంత క్లియర్ చేశారుఇన్నాళ్లుగా బాపట్ల పట్టణ పుర ప్రజలు కంటున్న కల నెరవేరింది ఇది కదా అసలు సిసలైన ఫ్రెండ్లీ పోలీసింగ్ అని బాపట్ల పట్టణ పుర ప్రజలు తర స్థాయిలో గుసగుసలు.

## బాల్యవివాహాలు, లింగ వివక్షత, ఫోక్సో యాక్ట్ పై అవగాహన సదస్సు



చింతలపూడి: (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి మండలం మిషన్ శక్తి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఎర్రంపల్లి జెడ్పి జి హెచ్, హై స్కూల్లో చింతలపూడి ప్రాజెక్టు ఆధ్వర్యంలో సిడిపిఓ, పి, మాధవి కిషోరి బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికా విద్య, బాల్యవివాహాల నిర్మూలన , వ్యక్తిగత పరిశుభ్రత, ఫోక్సో యాక్ట్ పై సిడిపిఓ,విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కె. కమలాబాయమ్మ, జడ్పీ జి హెచ్, స్కూలు హెచ్ఎం, సిహెచ్,శివరాం, మరియు స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్, లలిత కుమారి, కరుణ, శివరాణి, సరోజినీ,సచివాలయం సిబ్బంది, మెడికల్ సిబ్బంది,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసుల్లో నిందితుల నేర చరిత్రను పరిశీలించి రౌడీషీట్లు తెరవాలి





## విజయనగరం జిల్లా ఎస్పీ పరుల్ జిందల్

విజయనగరం జిల్లాలో (శుభోదయం న్యూస్):వివిధ పోలీసు స్టేషనుల్లో పని చేస్తున్న పోలీసు అధికారులతో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్., ఆగస్టు 14న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పకుల్ జిందల్ మాట్లాడుకూ - విధి నిర్వహణలో భాగంగా పోలీసు సిబ్బంది తప్పనిసరిగా లాఠీలను తమ వెంట తీసుకొని వెళ్ళాలన్నారు. షావు యజమానులు, వాణిజ్య సముదాయలు, అపార్టుమెంటు వాసులతో పోలీసు అధికారులు సమావేశాలు నిర్వహించి నేరాల నియంత్రణకు తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటి వరకు వినియోగంలో ఉన్న సిసి కెమెరాలు సక్రమంగా పని చేసే విధంగాను, ప్రధాన మార్గాలను కవర్ చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. రాత్రి గస్తీ, పెట్రోలింగును ముమ్మరం చేయాలని, పర్యవేక్షణ అధికారులు ప్రతీ బీటును కనీసం మూడుసార్లు తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆస్తికి సంబంధించిన నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను, మహిళలపై అఘాయిత్యాలు జరిగేందుకు అస్కారం ఉన్న నిర్జన ప్రాంతాలను, రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను వేరువేరుగా గుర్తించి, ఆయా ప్రాంతాల్లో నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. మహిళల రక్షణకు మహిళా బీట్లు ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో వేయాలని, వారు స్కూల్స్, కాలేజీలు, పరిశ్రమలు, ముఖ్య కూడళ్ళు, హాస్టల్స్ ను సందర్శించి, మహిళలతో మమేకమై, వారి భద్రతకు అండగా ఉండే చట్టాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది తప్పనిసరిగా గ్రామ సందర్శనలు చేయాలని, స్థానిక నాయకులు, ప్రజలతో మమేకం కావాలని, గ్రామంలో సమస్యలను గుర్తించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమస్యలను గుర్తించి, ప్రాథమిక స్థాయిలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్స్ పై తక్షణమే స్పందించి, సంఘటనా స్థలంకు చేరుకొని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులు నమోదైతే క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహకారంతో, నేర స్థలంలో ఆధారాలు సేకరించాలన్నారు. బందోబస్తు, వాహన తనిఖీల్లో బాడీ వార్న్ కెమెరాలను ధరించాలన్నారు. గంజాయి నియంత్రణకు అత్యధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. గంజాయి కేసుల్లో అరెస్టు కాబడిన నిందితుల నుండి వారికి అమ్మిన, సరఫరా చేసిన వ్యక్తుల సమాచారాన్ని సేకరించి, ఆయా కేసుల్లో వారిని నిందితులుగా చేర్చాలన్నారు. గంజాయి కేసుల్లో అరెస్టు కాబడిన నిందితులపై సస్పెక్ట్ షీట్లు తెరిచి, వారి కదలికలపై నిరంతర నిఘా పెట్టాలన్నారు. గంజాయి నియంత్రణలో భాగంగా ఇచ్చిన షెడ్యూలు ప్రకారం ఆయా అధికారులు, సిబ్బంది వారికి నిర్దేశించిన ప్రాంతాల్లో ఆకస్మికంగా డైనమిక్ వాహన తనిఖీలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న గంజాయి కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, ఆయా కేసుల్లో విధి, విధానాలను తప్పనిసరిగా పాటిస్తూ, కేసుల దర్యాప్తును పూర్తి చేయాలని, నిందితులకు శిక్షలు పడే విధంగా అన్ని సాక్ష్యాలను సేకరించాలని, నిందితులపై అభియోగ పత్రాలు దాఖలు చేయాలన్నారు. అనంతరం దర్యాప్తులో ఉన్న హత్యాయత్నం, మిస్సింగు, అనుమానస్పద మరణాలు, ఆత్మహత్య కేసులును సమీక్షించి, ఆయా కేసుల్లో అంత వరకు సంబంధిత అధికారులు చేపట్టిన దర్యాప్తును పరిశీలించి, దర్యాప్తు పూర్తి చేసేందుకు అధికారులకు జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు. విజబుల్ పోలీసింగును ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో విధిగా నిర్వహించాలని, తద్వారా నేరాల నియంత్రణ సాధ్యమవడంతో పాటు, నేరాలు తగ్గుముఖం పడతారున్నారు. హిస్టరీ షీట్లు కలిగి, చురుకుగా ఉండే వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, వారి ప్రవర్తనను గమనిస్తుండాలన్నారు.వివిధ కేసుల్లో అరెస్టు కాబడే వ్యక్తుల నేర చరిత్రను పరిశీలించి, వారిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు. హత్యాయత్నం కేసుల్లో నిందితుల ప్రవర్తన, దుడుకుతనం, గత నేర చరిత్రను పరిశీలించి, వారిపై రౌడీ షీట్లు తెరవాలని, వారిపై నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపైనా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపైనా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైనా కేసులు నమోదుచేయాలన్నారు. నేరాలను నియంత్రించేందుకు పగలు, రాత్రుల బీటులతో గస్తీని ముమ్మరం చేయాలని, రద్దీ ప్రదేశాలు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకులు వద్ద ఉదయం సమయంలోను, కళాశాలల వద్ద సాయంత్రం సమయాల్లోను విజిబుల్ పోలీసింగు నిర్వహించాలని ఆకతాయిలను కట్టడి చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు స్టేషనులో నమోదైన కేసుల్లో సీజ్ చేసిన ఆస్తులు, వస్తువుల వివరాలను విధిగా రిజిష్టరులో నమోదు చేసే విధంగా అధికారులుచర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పకుల్ జిందల్ ఆదేశించారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్వీన్, ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం.సోల్మన్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్. చక్రవర్తి, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, న్యాయ సలహాదారులు వై.పరశురాం, పలువురు సీఐలు, వివిధ పోలీసు స్టేషనుల్లో ఎస్సైలు, ఆర్.ఐలు, ఆర్ఎస్ఐలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గన్నవరం నియోజకర్గ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం(శుభోదయం న్యూస్ )ఈస్ట్ రిపోర్టర్ : నియోజక వర్గ ప్రజలకు నియోజక వర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 78 ఏళ్ల స్వాతంత్ర్యంలో భారతదేశం ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు. ప్రపంచ పటంలో భారతదేశానికి ఒక ప్రత్యేకతను చాటుకున్న ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని దేశ ప్రజలందరూ ఆనందంగా పండుగ లాగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితమే ప్రస్తుతం మనం స్వేచ్ఛగా బ్రతకడానికి కారణమన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని ఆయన కోరారు.

## హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జెండాలు పంపిణీ



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ఆఫీసెస్ రవి కిషోర్ విజయవాడ నార్త్ వారి ఆధ్వర్యంలో పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది బుధవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి నీ కలసి జాతీయ జెండాలు అందజేశారు. ఆజాదికా అమృత్ మహోత్సవం లో భాగంగా కేంద్ర టూరిజం మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ విజ్ఞప్తిని శిరసావహిస్తూ విద్యార్థులకు జాతీయ జెండాలను అందజేస్తున్నామని సుజనా కు తెలిపారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలనె పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగస్వాములైన పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బందిని ఎమ్మెల్యే సుజనా అభినందించారు సబ్ పోస్టుమాస్టర్ పీ లక్ష్మణరావు పోస్టల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీస్ అంటే పామూరు మండల ప్రజలకు గుర్తొచ్చేది సిఐ రామానాయక్

యారవ శ్రీనివాసులు
(టిడిపి యువ నాయకులు)




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): గడచిన కాలంలో ఫ్రెండ్లీ పోలీస్ అంటే కేవలం సినిమాలలో చూసే వాళ్ళమని, కానీ పామూరు మండల ప్రజలు మాత్రం సిఐ రామానాయక్ ను ప్రత్యక్షంగా చూశారని టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక అనిల్ గార్డెన్స్ నందు జరిగిన సిఐ రామానాయక్ వీడ్కోలు సభలో యారవ శ్రీను పాల్గొని ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యారవ శ్రీను సిఐ గురించి మాట్లాడుతూ ఉన్నతమైన ఆలోచనలు, సమాజానికి మంచి చేయాలని దృఢ సంకల్పం ఉన్న రామా నాయక్ బదిలీపై గుంటూరు వెళ్లడం పామూరు మండల ప్రజలకు అసంతృప్తిని కలిగించిందని, కానీ ప్రభుత్వ ఉద్యోగి అన్న తర్వాత బదిలీలు సర్వసాధారణం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, పామూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదుబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కి ఫిర్యాదు







(శుభోదయం న్యూస్) : జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాని తిరుపతి ఎంపీ గురుమూర్తి తోపాటుగా రాష్ట్రానికి చెందిన పలువురు నాయకులు బుధవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజయవాడ స్వరాజ్ మైదాన్లోని అంబేద్కర్ స్మృతి వనం నిర్మించి, తన జీవితాంతం సమానత్వం, సాధికారత కోసం పోరాటం చేసిన రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని సామాజిక న్యాయానికి చిహ్నంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రపంచంలోనే ఎత్తైన ఈ విగ్రహం యొక్క ఫలకాన్ని ధ్వంసం చేయడం, ఈ సంఘటన చుట్టూ ఉన్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని ఆయనకి తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత పరిపాలన గాడి తప్పిందని శాంతిభద్రతలు క్షీణించాయని ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల భద్రత ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించడాన్ని ఈ సంఘటనతో తేటతెల్లమైనదని అన్నారు.ఇటువంటి సంఘటనలు కడు శోచనీయమని స్పష్టమైన ఆధారాలు ఉన్నా కూడా నేరస్థుల గుర్తింపులో ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం అధికార తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ మద్దతుతోనే ఈ దాడి జరిగిందని స్పష్టమవుతుందని ఆయనకి తెలియజేశారు.అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం, ముఖ్యంగా దాడి సమయంలో అనుమానాస్పదంగా లైట్లు ఆఫ్ చేయడం వంటి పరిస్థితులు ప్రభుత్వ ప్రమేయాన్ని బలంగా సూచిస్తున్నాయి అని అన్నారు. ఈ నేపథ్యంలో, నిష్పాక్షికమైన విచారణ జరిగేందుకు, అంబేద్కర్ విగ్రహానికి భద్రత కల్పించడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలకు దర్యాప్తును అప్పగించాలని కోరారు.జాతీయ ఎస్సీ కమిషన్ తక్షణమే జోక్యం చేసుకొని వ్యక్తిగతంగా సంఘటన ప్రదేశాన్ని సందర్శించి వేగవంతమైన దర్యాప్తు జరిపి షెడ్యూల్డ్ కులాల వారి గౌరవం మరియు హక్కులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయనకి విన్నవించారు..ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తితో కలిసి రాష్ట్రానికి చెందిన మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలం సురేష్, మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కూమార్ పాల్గొన్నారు.

# పోలీసు-శాఖ ప్రతిష్ట పెంచే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహరించాలి

విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ



విశాఖపట్నం (శుభోదయం న్యూస్):రేంజ్ డిఐజి గా బాధ్యతలు చేపట్టిన తరువాత గోపీనాథ్ జట్టీ విజయనగరం జిల్లాకు ఆగస్టు14న విచ్చేయగా, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, 5వ బెటాలియన్ కమాండెంట్ మల్లికా గార్గ్, మరియు ఇతర పోలీసు అధికారులు డిఐజి గోపీనాథ్ జట్టీకి పుష్ప గుచ్ఛాలను అందజేసి, సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం, డిఐజీ గోపీనాథ్ జట్టీ విజయనగరం జిల్లాలో పని చేస్తున్న పోలీసు అధికారులతో సమావేశమై, పోలీసుశాఖ ప్రతిష్టను పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహరించాల్సిన తీరు, నిర్వహించాల్సిన విధులు పట్ల దిశా నిర్దేశం చేసారు.ఈ సందర్భంగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టీ మాట్లాడుతూ - హెూంగార్డు నుండి ఐపిఎస్ అధికారుల వరకు ఎంతో శ్రమించి, పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసి, దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరును తీసుకొని వచ్చారని, ఆ ప్రతిష్టను మరింతగా పెంచేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. పోలీసు స్టేషనుకు న్యాయం కోసం వచ్చే నిరుపేదలు, మహిళలు, వృద్ధులు పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, వారికి అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను శ్రద్ధతో విని, న్యాయం చేసేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహార తీరులో మార్పులు చేసుకోవాలని, ఫిర్యాదు చేసేందుకు వచ్చే వారి పట్ల సానుకూల దృక్పదంతో వ్యవహరించాలన్నారు. పోలీసు వ్యవస్థలో మార్పులు వచ్చినప్పటికీ నేరాల నియంత్రణలో గతంలో అవలంభించిన బేసిక్ పోలీసింగును మరిచిపోవద్దని, గ్రామ సందర్శనలు, పెట్రోలింగు, రాత్రిబీట్లు, పగలు బీట్లు చేయాలని, గ్రామాల్లో చెడు నడత కలిగిన వ్యక్తులు, గ్రామాల్లోని ప్రధానమైన శాంతిభద్రతల సమస్యలు గురించి విచారణ చేయాలన్నారు. బేసిక్ పోలీసింగు చేయడం వలన ప్రజలకు మేలు జరుగుతుందని, నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. గతంలో నమోదైన నేరాల కంటే ప్రస్తుతం కొత్త తరహాలో నేరాలు నమోదవుతున్నాయని, వీటిని సవాళ్ళుగా తీసుకొని, పోలీసుల పని తీరు మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొత్త తరహాలో నమోదవుతున్న డ్రగ్స్, సైబరు నేరాలను దర్యాప్తు చేసేందుకు అవసరమైన మెళుకవులను పోలీసు అధికారులు అందిపుచ్చుకోవాలన్నారు. అందుకు కాలానుగుణంగా వస్తున్న మార్పులను గమనిస్తూ, ఎప్పటికప్పుడు పని తీరును మెరుగుపర్చుకోవాలన్నారు. అందుకు సుప్రీం, హైకోర్టు వెలువరించిన తీర్పులను పరిశీలన చేసుకోవాలని, న్యాయ నిపుణుల సలహాలను తీసుకుంటూ, ఐ.టి. చట్టం, స్పెషల్ అండ్ లోకల్ చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ తరహా నేరాలను నియంత్రించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజల్లో చైతన్యం నింపేందుకు సోషల్ మీడియాను వినియోగించుకోవాలని అధికారులకు డిఐజి సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, వ్యక్తుల మనోభావాలను కించపరుస్తూ, వ్యక్తిత్వ హననంకు పాల్పడుతున్న వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయాలని అధికారులను డిఐజి ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీసు విధులను సమర్ధవంతంగా నిర్వహించే అధికారులను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తామని, తప్పు చేసే అధికారులు, సిబ్బందిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని డీఐజీ గోపినాథ్ జట్టి అన్నారు.విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - జిల్లాలో నమోదవుతున్న నేరాల తీరును, శాంతిభద్రతల అంశాలను, వాటి పరిరక్షణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న చర్యలను డిఐజికి వివరించారు. అదే విధంగా జిల్లాలో గంజాయి అక్రమ రవాణ, అమ్మకాలు, వినియోగించే వారిపై జిల్లా పోలీసులు చేపడుతున్న చర్యలను తెలిపారు. గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు ఇతరు రాష్ట్రాల నుండి జిల్లా మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్ళే ఏడు మార్గాలను గుర్తించి, ఆయా మార్గాల్లో ఐదు చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు, ఆకస్మికంగా, వేరువేరు చోట్ల, వేరువేరు సమయాల్లో డైనమిక్ వాహన తనిఖీలను చేపడుతున్నట్లుగా వివరించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఎఆర్ అదనపు ఎస్పీ ఎం.ఎం.సోల్మన్, విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, బొబ్బిలి డిఎస్పీ పి.శ్రీనివాసరావు, చీపురుపల్లి డిఎస్పీ ఎ.ఎస్.చక్రవర్తి, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, న్యాయ సలహాదారులు వై. పరశురాం, పలువురు సిఐలు, ఎస్ఐలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.




## గులాబీ పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు

వ్యవసాయధికారి వెంకట నరసయ్య



రాజుపాలెం, (శుభోదయం న్యూస్) : పల్నాడు జిల్లా రాజుపాలెం మండల కేంద్రంలోని ప్రత్తి పంట పొలాల క్షేత్ర సందర్శనలో భాగంగా మండల వ్యవసాయ అధికారి పి. వెంకట నర్సయ్య.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పైరు 15 నుండి 65 రోజుల ఉందని, ప్రస్తుత వాతావరణ పరిస్థితులవల్ల అక్కడక్కడా రసం పీల్చు పురుగులు అయినటువంటి తెల్ల దోమ, పచ్చదోమను గమనించటమైనది. ఇవి ఆకులు అడుగు భాగాన ఉండి రసాన్ని పీల్చటం వలన పైరు పెరుగుదల తగ్గిపోతుంది. కావున ఈ దశలో రైతులు ఈ రసం పీల్చు పురుగులను సహజ సిద్ధంగా ముందస్తుగా నివారించుటకు ఒక ఎకరం పొలంలో 20 పసుపు పచ్చ జిగురు అట్టలను ఏర్పాటు చేసుకున్నటలయితే కొంతమేర పురుగుల ఉధృతిని తగ్గించవచ్చునని తెలిపారు. అదేవిధంగా రసాయనిక పురుగు మందులతో నివారించుకోవటానికి ఒక ఎకరాకు మోనోక్రోటోఫోస్ 400 యమ్ ల్ లేదా ఏసీటామీప్రిడ్ 40 గ్రాములు లేదా థైయోమెత్తక్సమ్ 40 గ్రాములు లేదా ఎస్పినెట్ 300 గ్రాములు లేదా డైఫిన్స్యూరాన్ 200 గ్రాములుకు గాను ఒకదాని తరువాత ఒకటి 10-15 రోజుల కొకసారి పిచికారీ చేయాలనీ తెలిపారు.ప్రత్తి లో ప్రధాన సమస్య గులాబీ రంగు పురుగు,ఈ పురుగు ప్రత్తి వేసిన 45 రోజుల నుండి మొదలవుతుందనిదని, నివారణకు ఒక ఎకరాకు 4 చొప్పున పంటకు ఒక అడుగు ఎత్తున లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకొన్నాటలయితే ముందస్తుగా కొంతమేర గులాబీ రంగు పురుగును నివారించవచ్చును.ఈ గులాబీ రంగు పురుగు నివారణకు 45 వ రోజు మొదలుకొని ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రొఫెనోఫోస్ 400 యమ్ ల్ లేదా థైయోడికార్బ్ 300 గ్రాములు లేదా క్లోరోపైరిఫాస్ 500 యమ్ ల్ లేదా క్వినాలఫోస్ 400 యమ్ ల్ ఒకదాని తరువాత ఒకటి పురుగును గమనించుకొని పిచికారీ చేయాలని,క్షేత్ర స్థాయిలో పంట నమోదు సరళిని కూడా పరిశీలించటమైనది. మండల పరిధిలో పంట వేసిన ప్రతీ రైతు తప్పక రైతు సేవా కేంద్రం లోని సిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోవాలని దాని ద్వారా ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలను రైతు పొందుటకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్ వాసు అభ్యుదయ రైతులు, రైతులు పాల్గొన్నారు.

## మనము నాటే చిన్న మొక్కలే రేపటికి పెద్ద వృక్షాలు

సిబిఐటి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్) : హైదరాబాద్ లో గల ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల చైతన్య భారతి ఇన్స్ స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వేప, గుల్మొహర్, వంటి ఔషధ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లను మనం కాపాడితే అవి మనలను కాపాడతాయని మన పెద్దలవాక్కు. అందుకే 'వృక్షో రక్షతి రక్షితః' అని అన్నారు. మన సంస్కృతీ ప్రకృతితో మమేకమైనది. మన పూజావిధానాలను పరిశీలించితే, లేక పురాణాలను పఠించితే ప్రకృతికీ మనకు మధ్య గల అవినాభావ సంబంధాన్ని తేటతెల్లం చేసే విదానంగానే ఉంటుంది. ఈ వన మహోత్సవానికి ప్రతీ ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వా ములు కావాలని కోరారు. కళాశాల పి ఆర్ ఓ డాక్టర్ జి ఎన్ ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించటం మనందరి బాధ్యతగా గుర్తించాలని పేర్కొన్నారు. పర్యావరణం %-% ప్రగతిని సమన్వయం చేసుకుని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివద్ధి సాధ్యమౌతుందని, ఈ దిశగా విద్యార్థులంతా అమ్మ పేరిట ఒక మొక్క స్ఫూర్తిని వ్యాప్తి చేయడంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. దేశంలో అటవీ ప్రాంత విస్తీర్ణం పెంచటంతో పాటు, పర్యావరణ పరిరక్షణ కూడా అత్యంత ఆవశ్యకమని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కులు నాటడమే కాకుండా, ఆ చాయా చిత్రాన్ని తీసుకుని హ్యాష్ ట్యాగ్లను వినియోగించి సామాజిక మాధ్య మాల్లో పంచుకోవాలని సూచించారు. కళాశాల మైంటెనెన్సు ఇంచార్జి శ్రీ పాల శ్రీనివాస్, డాక్టర్ ఆర్ రాజేశ్వరి, ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) విద్యార్థుల పెన్ డౌన్ నిరసన

### కలకత్తా వైద్య విద్యార్థిని పై అత్యాచార, హత్య ఘటనపై నిరసన కార్యక్రమం నిర్వహించిన వైద్య విద్యార్థులు




మంగళగిరి, (శుభోదయం న్యూస్) : కలకత్తా అర్జికర్ కాలేజీలో ఆగస్టు 9 2024 రాత్రి డ్యూటీలో ఉండగా చెస్ట్ మెడిసిన్ స్పెషాలిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్యురాలు అత్యాచారానికి గురై గుర్తు తెలియని వ్యక్తులు ద్వారా దారుణంగా హత్య చేయబడ్డారు.ఈ దుర్ఘటనకు మంగళగరి అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ వైద్య విద్యార్థులు (ఎయిమ్స్) నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.మెడికల్ కాలేజీ స్టూడెంట్ పై గ్యాంగ్ రేప్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.విధులు నిర్వహిస్తూ విశ్రాంతి కొరకు వెళ్లిన జూనియర్ మెడికల్ కాలేజ్ స్టూడెంట్ పై గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళగిరి ఎయిమ్స్ మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ వి వాంట్ జస్టిస్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఆగస్టు 12వ తేదీ




సాయంత్రం మంగళగిరి లోని ఎయిమ్స్ ప్రాంగణంలో క్యాండిల్ మార్చ్ నిర్వహించారు. ఆగస్టు 13వ తేదీ ఒంటిగంట నుండి రెండు గంటల వరకు సైలెంట్ మార్చ్ నిర్వహించారు. నిరసనలు కొనసాగింపుగా ఆగస్టు 14 వ తేదీ ఉదయం 9 గంటల నుండి 11 వరకు పెన్ డౌన్ నిరసన కార్యక్రమంను నిర్వహించారు. మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ అత్యధిక సంఖ్యలో పాల్గొని ఎయిమ్స్ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ వైద్యు నారాయణహరిః అంటారు పెద్దలు. మొదట దేవుడికి నమస్కారం చేసి తర్వాత అంతటి భావంతో ప్రాణాలు కాపాడే ప్రతి వైద్యుడికి కూడా చేతులెత్తి నమస్కారం చేస్తారు. తెల్లకోటిని రక్తమయంగా మారిస్తే సమాజం స్మశానంగా మారదా.స్వాతంత్రం వచ్చిందని చెప్పుకోవటమే కానీ మహిళలకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు.అత్యాచారాలకు పాల్పడుతున్న నిందితులపై కఠినమైన చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కలకత్తా ఆర్టికల్ కాలేజీలో జరిగిన దుర్ఘటనకు బెంగాల్ ప్రభుత్వం బాధ్యత వహిస్తూ సిబిఐకి సహకరించాలని డిమాండ్ చేశారు.విధులు నిర్వహించే ప్రతి డాక్టర్లకు సెంట్రల్ గవర్నమెంట్ ప్రొటెక్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.తమ డిమాండ్లను నెరవేర్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని ఆపేది లేదు అని తెలియజేస్తూగ్యాంగ్ రేప్ కు పాల్పడ్డ కేసులో నిందితులకు నిష్పక్షపాతంగా దర్యాప్తుచేసి నేరస్థులకు కఠినమైన శిక్ష పడేలాగా చర్యలు తీసుకోవాలని. బాధితురాలి కుటుంబానికి భరోసా కల్పించాలని వారు కోరారు.

# యువత స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని అందుకోవాలి

## ఐఓసీ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో వక్తల పిలుపు



విజయవాడ, (శుభోదయం న్యూస్) : నగరంలోని బందరు రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి, పైలెట్ సర్వీస్ స్టేషన్ పెట్రోలు బంకులో స్వాతంత్ర్య సమరయోధుల భవన నిర్వాహకులు సర్వోదయ ట్రస్ట్ కార్యదర్శి, సీనియర్ సిటీజన్స్ యన్.టి.ఆర్. జిల్లా, అధ్యక్షులు మోతుకూరి.వెంకటేశ్వరరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి స్వాతంత్ర్యానంతర పరిణామాలను వివరించారు.అనంతరం ఎక్స్ సర్వీస్మెన్ రాష్ట్ర అధ్యక్షులు సి.బి.జి.బాబు బాపూజీ విగ్రహాన్ని పుష్పమాలతో ఆలకరించి నేటి ఈ కార్యక్రమానికి రావటం, ఈ చిత్ర పదర్శన ఎంతో ఆనందాన్ని కలిగించినదన్నారు. సీనియర్ పాత్రికేయులు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ ఆగష్టు-



1947 నాటి ఛాయ చిత్ర ప్రదర్శన ఎంతో అద్భుతముగా ఉన్నదని నేటి యువత మరీ ముఖ్యముగా నగరములోని విద్యార్థిని, విద్యార్థులు తప్పక చూసి స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని అందుకోవాలన్నారు. సీనియర్ సిటీజన్స్ యన్.టి.ఆర్. జిల్లా, కార్యదర్శి వేమూరి బాబురావు ప్రసంగిస్తూ బ్రిటీష్ కాలం నాటి లేఖలు వారి ఫోటోలను సంతకాలతో కూడిన పెద్ద పెద్ద బోర్డులను అమర్చటం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమములో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డివిజనల్ రిటైల్ హెడ్ శ్రీ అనిల్ కుమార్ యన్.టి.ఆర్.జిల్లా, సేల్స్ అధికారి శ్రీ కొమ్మెజు వరప్రసాద్ గారు పాల్గొని అతిధులకు, విశిష్ట అతిధులకు మెమెంటోలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా యం.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి చొరవ, సహాయ సహకారాలు అభినందనీయమన్నారు. పైలెట్ సర్వీస్ స్టేషనమేనేజర్ కె. వెంకటప్పయ్య ఆహుతులందరికి అల్పాహారం, తేనీరును ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సందర్భములోను తాము వినయోగదారులతో ఎల్లప్పుడు పంచుకుంటూనే ఉన్నామని అందుకు ప్రతి వినయోదారుని సహాకారాన్ని ఎన్నడూ మరువలేమని అన్నారు. మునుముందు తాము చేపట్టే మంచి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని వెంకటప్పయ్య తన పత్రికా ప్రకటనలో కోరారు.

# 78 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన యారవ శ్రీను



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి టిడిపి యువ నాయకులు ట్రబుల్ షూటర్ యారవ శ్రీనివాసులు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పర పాలకుల దాస్య శ్రుంఖలాల కింద భారతదేశం నలిగిపోతుంటే వందేమాతరం అనే విప్లవ నినాదంతో ఎందరో మహనీయుల బలిదానాలతో, ఎందరో త్యాగమూర్తుల ప్రాణత్యాగాలతో భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర్యాన్ని ప్రకటించారన్నారు. దేశం పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగేలా ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. ఆ మహాత్ముల, ఆ మహనీయుల చరిత్రలు ఈ తరం వారికి తెలియజేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని యారవ శ్రీను పేర్కొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం!



టంగుటూరు, (శుభోదయం న్యూస్) : టంగుటూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బెల్లం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం టంగుటూరులో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరిగింది. ఆగస్టు 15 స్వతంత్ర



దినోత్సవం పురస్కరించుకొని పట్నంలోని పలు ప్రాంతాలైన బస్టాండ్ సెంటర్ ట్రంక్ రోడ్డు చెల్లెమ్మ తోట తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి జాతీయ పతాకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుంచాల ప్రసాద్ తదితర బిజెపి శ్రేణులు పాల్గొన్నాయి.

## నగర కమిషనర్ ఆదేశాల మేరకు యనమలకుదురు

# రామలింగేశ్వర నగర్ పరిశీలించిన అధికారులు



(శుభోదయం న్యూస్) : )ఈస్ట్ రిపోర్టర్ : నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు బుధవారం ఉదయం చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. రత్నవళి,జోనల్ కమిషనర్ 3 ఎస్ శివరామకృష్ణ విజయవాడ సర్కిల్ 3 పరిధిలో గల శివారు ప్రాంతమైన యనమలకుదురు, రామలింగేశ్వర నగర్ పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు.శివారు ప్రాంతాలలో పేరుకుపోయిన వ్యర్థాలను సత్వరమే తొలగించాలని, నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిపించాలని, సిబ్బందితో అన్నారు. తదుపరి రామలింగేశ్వర నగర్ లో గల చేపల మార్కెట్ పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేకపోవటం గమనించి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని, కాలువలో వ్యర్థాలు కలపరాదని అన్నారు.

# సింగరేణితో పెట్టుకుంటే పుట్టగతులుండవు

## సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు



గోదావరి (శుభోదయం న్యూస్) : బొగ్గు బ్లాకుల వేలం పేరుతో సింగరేణి తో పెట్టుకుంటే పుట్టగతులుండవని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు నుండి రియాజ్ అహ్మద్, సాలిగామ మల్లేష్, నుండి కామెర గట్టయ్య, నుండి జి రాములు, నుండి ఈ రాజేందర్, ఏడుకొండలులి మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి పట్ల బూర్జువా పార్టీల ద్వంద వైఖరినీ వారు ఎండగట్టారు. తెలంగాణలో కేంద్రానికి 8 పార్లమెంట్ సీట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది




పార్లమెంటు సీట్లు ఇస్తే కృతజ్ఞతతో ఉండవలసింది పోయి , తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణినీ అంతం చేయడానికి కంకణం కట్టుకున్నారని వారు మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి బాధ్యత తీసుకొని సింగరేణి పరిరక్షణకు సహకరించాలని వారూ కోరారు. సింగరేణి ప్రైవేటుపరం కాదని ఒకవైపు ప్రకటనలు ఇస్తూనే మరోవైపు బ్లాగులను బడా కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి వేగిరంగ పావులు కదుపుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం సైతం చిత్తశుద్ధితో కూడిన పోరాట పటిమను ప్రదర్శించాలని వారు కోరారు. లేని యెడల భవిష్యత్తులో సింగరేణి కార్మిక వర్గం చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు పూర్తి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే వహించాల్సి ఉంటుందని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నుండి ఎండి ఖయ్యూం, కొమరయ్య, రామచందర్, ఇఫ్ట్ నుండి ఈ నరేష్,ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నుండి నీరటి రాజన్న, దేవి సత్యం, కుమారస్వామి, ఇఫ్టు నుండి ఈ రామకృష్ణ, గుండేటి మల్లేష్, ఐఫ్ట్ నుండి పోచమల్లు,రాజమల్లు,రత్న కుమార్. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట ప్రకారం మొక్కులు తీర్చుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డి భాష



తనకల్లు (శుభోదయం న్యూస్): రాష్ట్రంలో టిడిపి అధికారానికి వచ్చి ,స్థానిక కదిరిలో ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ గెలిస్తే శైవ క్షేత్రాలలో అత్యంత ప్రధానమైన అరుణాచలంలో వెలసిన శివయ్య దర్శించుకోవడం జరుగుతుందని, మనసులో అనుకున్న మాటను గెలిచిన వెంటనే పౌర్ణమి సందర్భంగా అతి పవిత్రమైన రోజు గనుక రాత్రి 11 గంటల నుండి ఉదయం 7 గంటలక వరకు గిరి ప్రదక్షిణాలు చేసి అనంతరం అనంతరం గుడిలోని శివయ్యను దర్శించుకొని తన మొక్కులును తీర్చుకోవడం జరిగింది.

అధ్యక్షులు మాట్లాడుతూ::- రాష్ట్రంలో కని విని ఎరగని రితిలో ప్రజలు అరాచక ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో పెకలించారని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మెట్రో స్టేషన్లో పార్కింగ్ వసూళ్లకు నిర్ణయం..!



**హైదరాబాద్,** : హైదరాబాద్ మెట్రో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుండి మెట్రో స్టేషన్లో పార్కింగ్ కోసం పైసల్ వసూల్ చేయాలనీ నిర్ణయించుకుంది. ఈ మెట్రో పార్కింగ్ తాజాగా ఎల్ అండ్ టి ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ పార్కింగ్ ఫీజు అన్ని మెట్రో స్టేషన్ లలో ఉండదు. కేవలం నాగోల్. మియాపూర్ స్టేషన్ లలో మాత్రమే పార్కింగ్ వసూళ్లకు నిర్ణయం తీసుకుంది. ఈరోజు నాగోల్ స్టేషన్ లో ప్రయోగత్మాకంగా ఈ పార్కింగ్ ఫీజ్ అమలును చేపట్టారు. అయితే ఈనెల 25 నుంచి నాగోల్ మెట్రో వద్ద.. సెప్టెంబర్ 1 నుంచి మియాపూర్ స్టేషన్ వద్ద పార్కింగ్ ఫీజులు వసూల్ చేయాలనీ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఎల్ అండ్ టి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మెట్రో ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగోల్, మియాపూర్ అనేవి మెట్రోలో చివరి స్టేషన్ లుల కాబట్టి అక్కడి నుండి సిటీ లోపలికి వచ్చేవారు ఎక్కువ మంది అక్కడ పార్కింగ్ ను ఉపయోగిస్తారు. అందుకే ఆ రెండు స్టేషన్ లలో ఈ పార్కింగ్ ఫీజు అనేది ప్రారంభించనున్నారు అధికారులు.

# అప్పుడు సూపర్ సిక్స్.. ఇప్పుడు సూపర్ చీట్..!



**అమరావతి,:** టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విచిత్ర పరిస్తితి చూస్తున్నాం అని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మొదట సూపర్ సిక్స్ ని అధికారంలోకి వస్తె అమలు చేస్తామని చెప్పారు. కానీ అధికారంలోకి వచ్చాక సూపర్ చీట్ చేసి ప్రజలను మోసం చేస్తున్నారు. తెలంగాణలో తన పార్టీ అధికారంలోకి రావాలని ఏపీని ఆ రాష్ట్రానికి ఇవ్వాలని చూస్తున్నారు. అన్నా క్యాంటీన్ ల ఏర్పాటుకి మేము వ్యతిరేఖం కాదు. కానీ అన్నా క్యాంటీన్ లో ఎంత అవినీతి జరిగిందో అందరికీ తెలుసు. అన్నా క్యాంటీన్ లకు పచ్చ రంగు వేశారు. దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ పెట్టడం లేదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే చంద్రబాబు నైతిక విలువలకు కట్టుబడి పోటీ పెట్టలేదని టీడీపీ నేతలు డబ్బా కొడుతున్నారు. కానీ చంద్రబాబు రాజకీయ జీవితం అంతా అనైతికం. చంద్రబాబు కి నైతికత వుంటే ఎమ్మెల్సీ నోటిఫికేషన్ వచ్చినప్పుడే పోటీ పెట్టడం లేదని చెప్పవచ్చు కదా. చంద్రబాబు లాంటి వాళ్ళు నైతికత గురించి మాట్లాడటం సరికాదు అని అంబటి రాంబాబు తెలిపారు

# ఇంటింటా జాతీయ జెండా కార్యక్రమం విస్తరించడం సంతోషం



**అమరావతి,:** నేడు ఆగస్టు 15 స్వాత్రంత్య దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి పిలుపు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొని.. దీని గురించి పోస్టు పెట్టారు. సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సీఎం చంద్రబాబు.. మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపును అనుసరించి వరుసగా మూడో ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం మరింత విస్తరించడం సంతోషంగా ఉందనరి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు చెప్పారు. మరీ ముఖ్యంగా... మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకం జాతీయ జెండా రూపంలో ప్రతి ఇంటిపై ఎగరడం మనకు మరింత ప్రత్యేకమని చెప్పారు. పంద్రాగస్టున ప్రతి ఇంటిపై, ప్రతి కార్యాలయంపై మన మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేయాలని.. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనాలని సీఎం చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.. జాతీయ జెండాను సోషల్ మీడియా పేజీలలో ప్రొఫైల్ పిక్ గా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఇవన్నీ మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

# కాంగ్రెస్ అధికారం చేపట్టిన.. 8 నెలల్లోనే రూ.50 వేల కోట్ల అప్పు



హైదరాబాద్: అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.50,000 కోట్లకు పైగా అప్పులు చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ చరిత్రలో ఇంత తక్కువ వ్యవధిలో అప్పులు చేయలేదని, ఇదే తీరు కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వ పదవీకాలం ముగిసే నాటికి తెలంగాణ రాష్ట్రం మీద రూ.4-5 లక్షల కోట్ల అప్పుల భారం పడుతుందని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో పెరిగిపోతున్న అప్పులపై వచ్చిన వార్తలపై కేటీఆర్ స్పందించారు. కొత్త ప్రాజెక్టులేవీ ప్రారంభించకుండానే అప్పులు చేశారని, కాంగ్రెస్ వాగ్దానం చేసిన మార్పు ఇదేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ చేస్తున్న మోసాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పుడు గుర్తించారని, తగిన సమయంలో దానికి జవాబుదారీగా ఉంటారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2023 నాటికి రాష్ట్రం రూ. 5,900 కోట్ల మిగులు బడ్జెట్‌లో ఉందని పేర్కొంటూ, ప్రస్తుత పరిస్థితిని బిఆర్ఎస్ ప్రభుత్వ రికార్డుతో పోల్చారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తప్పుడు వాదనలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూనే కాంగ్రెస్ ఈ మిగులును భారీ అప్పుగా మార్చిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిందని, ఇప్పుడు రుణాలు తీసుకోవడంలో అన్ని రికార్డులను బద్దలు కొట్టిందని కేటీఆర్ అన్నారు.

# ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్..



హైదరాబాద్: ఆగస్టు 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదల చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఉదయం 8:30 గంటలకు గాంధీ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేస్తారు. 9.20 గంటలకి పరేడ్ గ్రౌండ్ చేరుకొని సైనికుల స్మారకానికి నివాళులు అర్పిస్తారు. ఉదయం 10 గంటలకు గోల్కొండ కోటకు చేరుకొని పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తారు. తెలంగాణ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. స్వాతంత్ర్య వేడుక సంబురాల్లో పాల్గొని.. అనంతరం పలువురికి సేవా, పురస్కార పథకాలు అందజేస్తారు. గోల్కొండ కోట జెండా వందనం కార్యక్రమం అనంతరం.. ఉదయం 11.45 గంటలకు బేగం పేట విమానాశ్రయం నుండి భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు బయలుదేరుతారు. బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరి మధ్యాహ్నం 12:50 గంటలకు భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు చేరుకుంటారు. పుసుగూడెం వద్ద సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పైలాన్ ఆవిష్కరణ,అనంతరం పంప్ హౌజ్ స్విచ్ ఆన్ చేసి..అక్కడే మీడియాతో మాట్లాడతారు. అనంతరం ఖమ్మం జిల్లా వైరా చేసుకొని మూడో విడత 2లక్షల వరకు ఉన్న రైతు రుణమాఫీ ప్రారంభించి అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.